## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నాం

ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ స్కూల్స్‌గా చేయుటకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు

మంత్రి కొండా సురేఖ



2 లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 13 | జూన్ | 2024 | పేజీలు : 10






# అన్ని నియోజకవర్గాలను సమానంగా చూసుకోవాలి



అధికారం ఉంది కదా అని అహంకారంతో మాట్లాడవద్దు

నాతండ్రి పేరు నిలబెట్టే విధంగా పనిచేస్తా

పనిలో పోటీపడుదాం కూర్చునే సీటులో కాదు

మంత్రి కొండా సురేఖ,ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8 లో



# వరండాలోనే విద్యార్థుల చదువులు..!



ఐదు తరగతులు ఒకే చోట నిర్వహణ...

నలుగురు ఉపాధ్యాయుల విద్యాబోధన...

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు...

రేకుల షెడ్డు నిర్మాణానికి దాతల సహాయంతో రూ. 72 వేలు వసూలు...



చెన్నారావుపేట జూన్ 12 (సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపోను తరగతి గదులు లేకపోవడంతో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటన బుధవారం పాఠశాలల పున: ప్రారంభం రోజే మండలంలోని అక్కల్ చెడ గ్రామ ప్రాథమిక పాఠశాలలో వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి మిగతా 2లో..

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కమిటీ

22 మందితో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా 8లో..



# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారు**

**మంత్రి నైనా నేను, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారమే**

**తెలంగాణ రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**




హనమ కొండ సూర్య ప్రతినిధి, మే 12, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరైన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ అలుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి బడిబాట కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. విద్యార్థు లకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏక రూప దస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతుందని చెప్పారు. అందులో భాగంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు. తాను, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారమని మంత్రి పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలను సెమి రెసిడెన్షియల్ స్కూల్స్ గా చేయుటకు ముఖ్యమంత్రి ఆలోచనలో ఉందని తెలిపారు. అమ్మ ల భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. దీంతో పాటు ఉపాధి మహిళల కు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహిళలచే యూనిఫాం లను కుట్టించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్న



తంగా ఎదగాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మీ డబ్బులు మీ వద్దే మీ పిల్లల భవిష్యత్తు మా వద్ద అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్లుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ అలుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ బడులు నిలబడాలని విద్యతోనే అంతరాలు పోవాలన్నారు. ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బడులు ప్రారంభ మైన రోజున ప్రభుత్వం నుండి అందిన 2.15 లక్షల పాఠ్య , 2.48 లక్షల నోట్ బుక్స్ లతో పాటు మహిళ సంఘాలచే కుట్టించిన 38 వేల ఏకారుప దుస్తులు విద్యార్థు లకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డిఈఓ వాసంతి, విద్యా శాఖ అధికారులు, మెప్మా, అమ్మ , ఆదర్శ పాఠశా లల కమిటీల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాలు అందజేత

కేసముద్రం, జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ లో బుధవారం పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ కోట కనకయ్య, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వరండాలోనే విద్యార్థుల చదువులు...!

మొదటి పేజీ తరువాయి..

వెళితే... గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయులు సత్య పూర్ణిమ, సురేందర్, హరి మొత్తం నలుగురు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. ఇదిలా ఉండగా మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న ఒక భవనాన్ని కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించడానికి నిధులు మంజూరయ్యాయంటే గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి గత ఏడాది శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేసి ఆ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించలేదు. దీంతో ఉన్న ఒక భవనంలోని గదిలో పాఠశాలకు సంబంధించిన బీరువాలు, కుర్చీలు, టేబుల్లు ఇతర వస్తు సామాగ్రిని భద్రపరిచారు. భవనంలోని గది ముందు ఉన్న వరండాలో 1 నుండి 5 తరగతులకు సంబంధించిన 53 మంది విద్యార్థులను ఒకే చోట కూర్చోబెట్టి నలుగురు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. సరిపోను తరగతి గదులు లేకపోవడంతో అటు విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు కొందరు జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరకు అటు ప్రభుత్వం, ఇటు విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, దాతలు, పాఠశాలలోని ఉపాధ్యాయులు ముందుకు వచ్చి విద్యార్థుల



సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో షెడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు నలుగురు ఉపాధ్యాయులు ఒక్కొక్కరు రూ.10 పదివేల చొప్పున రూ.40 వేలు అందించారు. గ్రామస్తులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు రూ. 32 వేలను అందించారు. మొత్తం ఇప్పటివరకు రూ.72 వేలను వసూలు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక సహాయంతో షెడ్డు నిర్మాణం చేపట్టి అందులో తరగతి గదులను నిర్వహించి విద్యార్థులకు విద్యాబోధన అందిస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకునే విధంగా చూడాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, పలువురు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతున్న వైద్య సేవల పై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాలైన పలిమెల, మహ ముత్తారం, కాటారం మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఆయుష్మాన్ ఆరోగ్యం, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదిక గురించి సమీక్షించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్





ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేని వాటికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబటిపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నానని తెలిపారు. అలాగే ఎక్కడైతే జాతీయ ప్రమాణాల నివేదికకు ఎంపిక కాబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సదుపాయాల కల్పనకు కొసం నిధులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే మూడు నెలల వర్షాకాలం సీజన్ లో వైద్యాధికారులకు వాహన అలవెన్స్ ఇస్తామని, అలాగే వర్షాకాలంలో అన్ని గ్రామాలలో క్షేత్ర పరిశీలన కొసం ఏఎన్ఎం లకు, అంగన్వాడీ సూపర్వైజర్స్ కు మెడికల్ ఆఫీసర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్ దేవ్ డే చిట్యాల సూపరిన్టెండెంట్, డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

---

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

### పిల్లలు వుండాల్సింది బడిలో కానీ పనిలో కాదు

### జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 12 మేజర్ న్యూస్: పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని వారు బడిలో ఉండాలి కానీ పనిలో కాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శికే. జయరాం రెడ్డి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా పిల్లలు చదువును మధ్యలో ఆపకూడదని సూచించారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రారంభం అయినప్పటి నుండి బాల కార్మికులు చాలా వరకు తగ్గారని, పూర్తి స్థాయిలో ఆ వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జడ్జి అన్నారు. బాలల చట్టాలకు సంబంధించి ఏదైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జడ్జి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమయిన వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే కార్యక్రమం వేగంగా జరగాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్ , కార్యదర్శి బల్లా మహేందర్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న , అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ , న్యాయవాదులు రత్నం కిరణ్ , వేషాల అనిల్ , నీలం ప్రశాంత్ , రావుల రమేష్ , జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అపెక్స్ చైర్మన్‌ను కలిసిన పిఎసి ఎస్ చైర్మన్లు

ఆత్మకూర్ జూన్ 12, (సూర్య న్యూస్): వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా బుధవారం ఆత్మకూరు చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ , శాయంపేట చైర్మన్ కుసుమ శరత్ బాబు ,చిట్యాల చైర్మన్ క్రాంతి , మాదారం చైర్మన్, లింగమూర్తి , పరకాల చైర్మన్ నాగయ్య , మైనారిటీ రాష్ట్ర నాయకులు ఎండీ గౌస్ రవీందర్ రావు కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మారినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కు ఎంతో మేలు చేసారని కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులందరికీ రుణమాఫీ చేయడానికి కృషి చేస్తారని , త్వరలో రైతు రుణమాఫీ జరగబోతుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ నుండి రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ అపెక్స్ చైర్మన్ కావడం సంతోషకరమని ఆనందం వెలిబుచ్చారు.

---



## బీసీ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

గీసుగొండ జూన్12 మేజర్ న్యూస్ (సూర్య): వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గీసుగొండ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వసతి గృహ సంక్షేమ అధికారి కె.అర్జున్ తెలిపారు.మూడవ తరగతి నుండి పదవ తరగతి బాలురులు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. బీసీ బాలల వసతి గృహంలో విద్యార్థులకు ఉచిత వసతి ,నాణ్యమైన భోజనం ఉంటుందని తెలిపారు.ఆధార్ కార్డు,కులం,నివాసం ఆదాయం, స్టడీ ,బోనఫైడ్ సర్టిఫికెట్లతో బాలుర వసతిగృహంలో సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని అన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



చెన్నారావుపేట జూన్ 12 (సూర్య మేజర్ న్యూస్): జిల్లా పరిషత్ పాఠశాలకు మైక్ సెట్ ను సహకరించారు. మండలంలోని కోనాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కళ్లెపు రమేష్ మైక్ సెట్ ను బుధవారం అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ మైక్ సెట్ ను బహూకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఎడ్ల నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ సౌజన్య




గీసుగొండ జూన్12 మేజర్ న్యూస్ (సూర్య): ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎలుకుర్తి, మనుగొండ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గీసుగొండ ఎంపీపీ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమగాని సౌజన్య గౌడ్ దుస్తులు,పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమైన మొదటి రోజు విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని,సమయానికి బట్టలు,పుస్తకాలు అందివ్వలేదని ఆరోపించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు

### తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### కలెక్టర్ భవేష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మండలంలోని మైలారం జిల్లా పరిషత్ పాఠశాలను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసనసభ్యులు పుష్ప గుచ్చాలు అందించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుదొడ్ల నిర్మాణాలు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫారాలు, మంచినీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో పాటు అర్హతలతో పాటు శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేలా అందరూ తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను భవిష్యత్తులో ఎవరు ఏమవుతారని అడిగి తెలుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూలు యూనిఫామ్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభ రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలను సకల హంగులతో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ పక్కాగా సరిపోయేందుకు ముందుస్తుగానే కొలతలు తీసుకున్నామని ఆ ప్రకారమే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించామని అన్నారు. పాఠశాలల్లో సమస్యలు లేకుండా విద్యాబోధనకు అనువుగా ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బడి ఈడు పిల్లలెవరు బడి బయట ఉండొద్దని ప్రతి ఒక్కరిని బడుల్లో చేర్పించాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పిల్లలను గుర్తించాలని సూచించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనులు విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, పనుల్లో నాణ్యత ఉండాలని, పాఠశాలలు మన పిల్లల ఉజ్వల భవిష్యత్ ను తీర్చిదిద్దే దేవాలయాలని నాణ్యతలో రాజీ పడొద్దని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఎంఎల్ఏ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిఈఓ రాంకుమార్, డిఆర్డిఓ, నరేష్, ఎంపిడిఓ భాస్కర్, పంచాయతీ రాజ్ ఏఈ, డిఈ లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీపీ నిధులతో మంచినీటి బోర్ పంపులు ఏర్పాటు



గీసుగొండ జూన్12 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని దళిత కాలనీ,రజక వాడ,గాంధీబొమ్మ సెంటర్ లలో 6లక్షల50వేల రూపాయల ఎంపీపీ నిధులతో బోర్ పంపులు వేసినట్లు దౌడు భరత్ ఎంపీటీసీ కోమల తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,గీసుగొండ ఎంపీపీ బీమగాని సౌజన్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి జావిద్,చాడ సంజీవరెడ్డి, కందికొండ మొగిలి,కంది కొండ మల్లేశం,చాపర్తి శీను,వటుకుల కొమురారెడ్డి,మేకల మరియ, చాపర్తి సుధాకర్,కోట అశోక్ ,దౌడు కుమార్,సుధాకర్ చాపర్తి కొమరమ్మ ,దౌడు సంపత్,దౌడు రవి, కోట కుమార్,దౌడు నాగరాజు,దౌడు నరేష్,కంత్రి రాజు,దౌడు వినయ్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాలుగోన్నారు.



## మంత్రిపై అవినీతి ఆరోపణలు చేస్తే సహించబోము

భీమదేవరపల్లి జూన్ 12 మేజర్ న్యూస్: హుజరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే హుజరాబాద్ పట్టణంలో బుధవారం పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పై చేసినటువంటి నిరాధార మైన ఆరోపణల పై కౌశిక్ రెడ్డి ని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా హెచ్చరించడం జరిగినది ఉద్యమ కారుడైన పొన్నం ప్రభాకర్ అవినీతి ఆరోపణలు చేస్తున్నటువంటి పాడి కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులన్నీ పాడి కౌశిక్ రెడ్డి కి అతి త్వరలో రాజకీయం గా బొంద పెట్టే రోజులు దగ్గరలొనే ఉన్నాయని హెచ్చరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొలుగూరి రాజు, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా మాచర్ల సదానందం, దస్తరి శ్రవణ్ కుమార్, కాలేరు శ్రావణ్, గూడ యాదగిరి మాడుగుల సంపత్ కుమార్, మీస మహేష్, బొల్లంపల్లి ప్రకాష్, ఏనుగు కోటి,ఎండి తకిల్, ముల్కనూర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడికందుల రాజు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు భరోసా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 12, (సూర్య న్యూస్): ఆడబిడ్డలను కన్నా నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి పథకం భరోసాగా నిలుస్తున్నదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5 336రూపాయలు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడపిల్లల కన్నా తల్లిదండ్రులకు పెండ్లి భారం తగ్గిందన్నారు. ప్రభుత్వం ద్వారాలబ్ధిదారులకు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదలసంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులుకమలాపురం రమేష్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు తనుగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు



హసన్ పర్తి, జూన్ 12, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పర్యటించారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులకు ఏ సమస్య ఉన్నా తనని నేరుగా కలవొచ్చని కోరారు. సిద్దాపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారమేకాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

### ఎంపీడీవో సుమన వాణి



తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రతి గ్రామంలో గల ఐదేళ్లు నిండిన పిల్లలందరినీ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీవో సుమనవాని సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఇందిరానగర్ పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యంగా ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు బుక్స్ మధ్యాహ్న భోజనం ఉచిత రెండు జతల యూనిఫామ్ అందిస్తున్నదని తెలిపారు.అంతేకాకుండా బాల బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్ల సౌకర్యం మూత్ర శాలలు సురక్షితమైన తాగునీరుతో పాటు ఇంగ్లీష్,తెలుగు మాధ్యమాలలో అర్హత పొందిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన విద్యార్థులకు సులభమైన రీతిలో బోధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నదని వివరించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని వివరించారు.అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగపరచుకొని ఉన్నత చదువులు చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికాంబ, మండల నోడల్ ఆఫీసర్ రేగా కేశవరావు, ఉపాధ్యాయులు రవీందర్, చంద్రారెడ్డి,రేణుక,రజిత, వెంకటలక్ష్మి,లక్ష్మయ్య విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కమిటీ నాయకులు



చెన్నారావుపేట జూన్ 12 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కమిటీ నాయకులు బుధవారం పరామర్శించారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కామ్రేడ్ అల్లం నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నారాయణ మరణం ఈ ప్రాంత రైతాంగ ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నర్సంపేట డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, ఐఎఫ్ టియు డివిజన్ నాయకులు జవహర్ లాల్, రాజేందర్, పివైయల్ మనోహర చారి, రైతుకూలీ సంఘం నాయకులు దార లింగన్న, కుసుమ మల్లేషం, రవి, పైడి, తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లకు తెరుచుకున్న ప్రభుత్వ పాఠశాల

భీమదేవరపల్లి జూన్ 12 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం లోని గొల్లపల్లి గ్రామంలో ఐదేళ్ల క్రితం మూసేసిన బడి ఎట్టకేలకు పునః ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వ పాఠశాల ఉండేటట్లు చేస్తానని చెప్పిన హామీ మేరకు విద్యాధికారులు గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలకు జి.శ్యామల ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్ పై కేటాయించారు. గ్రామం లోని ముఖ్యులను, యువకులను, మహిళలను కలిసి పాఠశాల పునః ప్రారంభ విషయాలను, బడుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని, ఆంగ్లంలో విద్యా బోధన చేస్తామని, గ్రామంలోని బడికి వెళ్ళే వయస్సు ఉన్న పిల్లలందరినీ గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలకే పంపాలని కోరారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించే అవకాశం ఉందని తల్లిదండ్రులకు తెలియజేశారు.15 మంది పిల్లలు పాఠశాలలో ప్రవేశానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తు లు నేతుల సంపత్ ,కన్నెబోయిన రాజయ్య, చొప్పరి నవీన్,కన్నెబోయిన కొమురయ్య ,ఎల్ది ఐలయ్య ,పూదరి రాజమల్లు, మేకల ప్రవళిక, ఎల్దీ కోమల ,ఎల్ది హైమావతి, కూన రాధ,మేకల రేణుక,మేకల చిన్న లక్ష్మి , అంగన్వాడీ టీచర్ అరుణ, ఆయా స్వప్న తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

### పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని జడ్పీఎస్ఎస్ మోడల్ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను సాంబయ్య గౌడ్ ,జడ్పీపిఎస్ ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సదాశివ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని పాఠశాలల అభివృద్ధికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2500 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని, పాఠశాల ప్రారంభోత్సవం రోజునే పాఠ్యపుస్తకాలు దుస్తుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంగళ సంధ్య, దోమ్మటి రమాదేవి, ఉపాధ్యాయులు పాత శ్యాంప్రసాద్, మామిళ్ల మురళి, ఎన్ నందగోపాల్, కుమారస్వామి, జెట్టి రవి, సురేందర్, శ్రీలత, సుజాత, వజ్రం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి




### పనిలో కాదు: బెజ్జంకి ప్రభాకర్

నర్సంపేట జూన్12 మేజర్ న్యూస్ (సూర్య): బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పెద్దలు పనిలో.. పిల్లలు బడిలో, పని భారం పెద్దలకు.. చదువుల హారం పిల్లలకు.. అంటూ బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలిద్దామని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ ,విజ్ డమ్ హైస్కూల్ లలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జూన్ 12 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ లో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీని స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు .ర్యాలీ లో బాలకర్మిక వ్యవస్థ ను నిర్మూలిద్దాం, బడి ఈడు పిల్లలు బడి లోనే ఉండాలని, పెద్దలు పనిలో.. పిల్లలు బడిలో, పని భారం పెద్దలకు.. చదువుల హారం పిల్లలకు..అని నినాదాలు చేశారు.అనంతరం విజ్ డమ్ పాఠశాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించడానికి సమాజంలోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు. కాని వాస్తవంలో బాలలు పౌరులవ్వడం కంటే ముందే బాల కార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మికులకు వ్యతిరేకంగా ప్రపంచమంతా గొంతెత్తి అరుస్తున్నా యేట వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూనే ఉందని,మన దేశం జనాభివృద్ధి లోనే కాకుండా బాల కార్మికులు అధికంగా కలిగిన దేశంగా నిలిచిందన్నారు. బాల కార్మికుల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం పేదరికం అని, అలాగే ప్రభుత్వ పాఠశాల లలో మౌళిక వసతుల సదుపాయం లేక పోవడం కూడా పిల్లల జీవితాలను ప్రభావితం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాలలో కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి, కరెస్పాండంట్ స్వాతి, ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి, ఉపధ్యాయ సిబ్బంది, విజ్ డమ్ పాఠశాలప్రిన్సిపాల్ జావేద్, అకడామిక్ ఇంచార్జి నజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది,ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సోషల్ వర్కర్ మొగిలిచర్ల రాము సేవక్ లు పాల్గొన్నారు.



## భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్

# నూతన కమిటీ ఎన్నిక





భీమదేవరపల్లి జూన్ 12 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జాన రమేష్ (ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యదర్శిగా జక్కుల మల్లికార్జున్ (సూర్య) ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షుడిగా మాడుగుల రాజ్ కుమార్ గౌరవ అధ్యక్షుడిగా అరకాల అజయ్ సహాయ కార్యదర్శిగా నల్లగొండ నాగరాజు కోశాధికారిగా గుడి కందుల విజయ్ ఎన్నిక కాబడ్డారు. కార్యవర్గ సభ్యులుగా గుడికందుల కిషోర్ తాళ్లపల్లి సురేందర్ గౌడ బాలాజీ బుర్ర స్వామి సుంచు ఐలయ్య కొండరాజు ప్రవీణ్ కుమార్ ఎర్రబెల్లి రమణారెడ్డి మాడుగుల సంతోష్ ఉప్పుల సంపత్ అలుగు రమేష్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మొదలగువారు సభ్యులుగా కొనసాగుతున్నారు.

## చర్చ్ స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

**కూతురు జన్మదినం సందర్భంగా**


**చర్చ్ స్లాబ్ నిర్మాణానికి లక్ష 21వేలు సహాయం**

**16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్**



గీసుగొండ జూన్ 12 (సూర్య): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలోని మిస్పా బాప్టిస్ట్ చర్చి నూతన మందిరం నిర్మాణంలో భాగంగా 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ దంపతుల కూతురు సుంకరి మాన్వి మొదటి పుట్టినరోజు సందర్భంగా ఒక లక్షా ఇరవై ఒక్క వేల రూపాయల తో పైకప్పు (స్లాబ్) నిర్మాణానికి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు గోలి రాజయ్య ,లక్ష్మణ్ రావ్,కొండా రాధ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



గణపురం జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారావు పేట గ్రామానికి చెందిన రైతు సర్వ రాజయ్యకు చెందిన పాడి గేదె బుధ వారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం రోజు మేతకు వెళ్లే విధంగా బుధవారం కూడా గేదెలు ధర్మారావుపేట శివారు బుద్ధారపోని కుంట సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు రాజయ్య తెలిపారు. పాడి గేద విలువ సుమారు 60 వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ సిబ్బంది పరిశీలించి పంచనామా నిర్వహించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు

# లక్ష్యాలను వంద శాతం సాధించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జూన్ 12 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యాలను వంద శాతం సాధించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో డీఐపీసీ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ,టిజి ఐ పాస్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 37 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 28 వాటికి ఆమోదం లభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందినవి 8 దరఖాస్తులు రాగా, ఏడింటికి ఆమోదం లభించిందన్నారు. కర్మాగారాల కింద 5 దరఖాస్తులకు గాను, నాలుగింటికి, కుడా కింద ఒక దానికి గాను ఆమోదం లభించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్,ఎల్డీఎం శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏక రూప దుస్తుల పంపిణీ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ త్రిపాఠి



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 12 (మేజర్ న్యూస్): పాఠశాలల విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బండారుపల్లి మోడల్ పాఠశాలలో నూతన 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభంలో భాగంగా విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి మోడల్ పాఠశాలలో 2024-25 నూతన విద్యా సంవత్సరం నకు సంబంధించి గురువారం విద్యార్థులకు ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరై పాఠశాల విద్యార్థులకు ఏక రూప దుస్తులులను, పాఠ్య పుస్తకాలను, పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభ రాణి, పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తుల పంపిణీ




చిట్యాల, జూన్ 12 ,మేజర్ న్యూస్: వేసవి సెలవుల అనంతరం తెరుచుకున్న మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో పాఠ్యపు స్తకాలు దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, విద్యార్థులకు నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు బుక్కులు యూనిఫాంలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతులను ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన రఘుపతి బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కమిటీ

## 22 మందితో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

## జూన్ ముప్పై వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్

## అంకిత భావంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 12, మేజర్ న్యూస్: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ, సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు పై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన భవిష్యత్ కార్యాచరణ సమీక్షా సమావేశానికి హాజరైన కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ప్రకారం జిల్లాలో పరకాల, హనుమకొండ, కాజీపేట పరిధి లోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ , చైల్ హెల్ప్ లైన్ , స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిర్ణయించుకున్న కార్యాచరణ ప్రకారం స్పెషల్ డ్రైవ్ బృందాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే వాహనాన్ని, పోలీస్ శాఖ వారి



వాహనాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అడిషనల్ డిసీపీ ఎన్ రవి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ శాఖ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్ రమేష్ బాబు మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేస్తామని అన్నారు.ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ గుర్తించబడిన బాల కార్మికులకు వైద్య, రవాణా తదితర అంశాలకు సంబంధించిన విషయంలో తగు సహకారం అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి రామ్ రెడ్డి, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, న్యాయ మండలి సభ్యులు ఎం సుభాష్,జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎం మల్లయ్య, కార్మిక సంఘం, ఆల్ శాప్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు కే శ్యామ్ సుందర్,జి రమేష్. చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, బాలల పరిరక్షణ విభాగం జి సునీత, పి విజయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎర్ర శ్రీకాంత్, బి కరుణ, డీఆర్డిఏ ఏవో కే శ్రీనివాస రెడ్డి,జీసీడివో ఎస్ సునీత,ఎస్ఐ ఫసియుద్దీన్. కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, బుక్స్ పంపిణి

తొర్రూరు జూన్12.మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని హరిపిరాల హైస్కూల్ హెచ్. ఎం. బి.వెంకటేశ్వర రావు తెలిపారు. గురువారం నూతన విద్యాసంవత్సర ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల బలోపేతాకిని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి, మధూకర్, రాజేవ్వర్, కుమార్, సంపత్, సంపత్ కుమార్, శంకర్, తస్లిమ సుల్తాన, నారాయణ, మహేందర్, రవీందర్, చంద్రప్రకాష్, విజయలక్ష్మి, శ్రీనివాస్, నిమ్మల రవి, మౌనిక, సతీష్, ఉప్పలయ్య, మల్లీశ్వరీ,



తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నలిగంటి సంతోష్ కుమార్‌కు డాక్టరేట్



హసన్ పర్తి, జూన్ 12, మేజర్ న్యూస్ : ఎర్రగట్టుగుట్ట లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న నలిగంటి సంతోష్ కుమార్ గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం నుండి డాక్టరేట్ ను అందుకున్నారు.' బ్లడ్ విసిల్ సిగ్మెంటేషన్ ఫ్రమ్ డయాబెటిక్ రెటినోపతి ఫండస్ ఇమేజెస్ సింగర్ వాల్యూ డికంపోజిషన్ అండ్ మ్యాగ్జిమం ప్రిన్సిపల్ కర్వేచర్' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ను ప్రధానం చేశారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ తన పరిశోధన మధుమేహంతో బాధపడుతున్న వారిలో కంటి చూపు మందగించడం, కళ్ళు పూర్తిగా కనిపించకపోవడం లాంటి ప్రమాదాన్ని తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ప్రిన్సిపల్ కె. అశోక రెడ్డి డాక్టరేట్ పొందినందుకుగాను సంతోష్ కుమార్ ను అభినందించారు. తోటి కళాశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐఐటీ విద్యార్థికి సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు



## 50 వేల చెక్కు అందజేత

తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నార్లాపూర్ కు చెందిన సంకే పల్లవి ఇటీవల వెలువడిన గేట్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 104 వ ర్యాంక్ సాధించి ఐఐటీ బొంబాయిలో సీట్ (ఎం.టెక్.) లభించింది. కానీ ఐఐటీలో చేరి ప్రవేశ రుసుము మొత్తం చెల్లించే స్థితిలో ఆమె కుటుంబానికి లేదని ఆమె ఉన్నత చదువుకు సహాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తుందని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యుడు వై. కిషోర్ (డిప్యూటీ తహశీల్దార్) వెంటనే తెలంగాణ ఎస్సి ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ దృష్టికి తీసుకొనివెళ్ళి సహాయం చేయవలసిందిగా కోరగా స్పందించిన అధ్యక్షులు హైద్రాబాదులోని తెలంగాణ సచివాలయంలో తన హెల్పింగ్ హాండ్స్ సంఘ సభ్యుల సమక్షంలో ఆ విద్యార్థికి శాలువాతో సన్మానించి,ఆమె ఉన్నత చదువుకై 50,000 ఆర్థిక సహాయం చెక్కు అందించారు.ఈ కార్యక్రమంలో జె.దేవేందర్ (ప్రధాన కార్యదర్శి) బి.గుణవంత్ (కోశాధికారి)జి.ప్రశాంత్ కుమార్ (సంయుక్త కార్యదర్శి)ఎం.రమేష్ (ఉపాధ్యక్షులు)సి.హెచ్. గంగ లక్ష్మి, బి.సోమన్న, ఏ.ప్రసాద్ (రిటైర్డ్) , పి.శ్యామ్ సుందర్, ప్రొఫెసర్ ఎం. రామేశ్వర్ రావ్, కే.స్వామి, ఎస్.కిషోర్, కే.పరశురామ్, పి.రవి, టి.ఉమ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జూన్12(మేజర్ న్యూస్ సూర్య): బుధవారం రోజున మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు గత వారం రోజుల కిందట కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధి (కొత్తురు) గ్రామనికి చెందిన గాందేర్ల కిష్టయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 25కేజీల బియ్యం బస్తా మరియు కూరగాయలు అందజేసి ఎల్లవేళలుగా వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, తాటి లచ్చలు, బాలు, చంటి, చంద్రబాబు, బుజంగారావు దుర్గారావు, సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింహా, గాందేర్ల సమ్మయ్య, తాటి రాజు, గోపయ్య, దుర్గారావు, నారాయణ, నాగయ్య, సరచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అన్ని నియోజకవర్గాలను సమానంగా చూసుకోవాలి

స్టేషన్ ఘనపూర్, జూన్12,మేజర్ న్యూస్(సూర్య): అధికారం శాశ్వితం కాదని అధికారం ఉంది కదా అని అహంకారంతో మాట్లాడితే బీఆర్ ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని రాష్ట్ర అటవీశాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్ హాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం అలాగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూడాక్టర్ కడియం కావ్య గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కడియం శ్రీహరి వ్యక్తిత్వం చాలా గొప్పదని ఆయనకు గొప్ప పరిపాలన అనుభవం ఉన్నదన్నారు. అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి కడియం శ్రీహరి అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేయాలనికాంగ్రెస్ పార్టీలో ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుం దన్నారు. కార్యకర్తలు ఓపికగా ఉండాలని అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పాక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికే సంక్షేమ పథకాలు అందాలన్నారు. దానికోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉందని





తెలిపారు.ఎంపీ కడియం కావ్య తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలని రాబోయే రోజులల్లో ఆమెకు మంచి రాజకీయ భవిష్యత్ ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను సమానంగా దృష్టితో చూడాలని హితవు పలికారు. పార్లమెంటులో కోట్లాది వరంగల్ పార్లమెంటు నియోజకవర్గాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలన్నారు. ఎల్లపుడు కావ్యకు తామందరి ఆశీస్సులు ఉంటాయని శుభాకాంక్షలు తెలియజేశారు.

### కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తనకు భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి తన కోసం కష్ట పడ్డారనితన గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటు అందరి కష్టసుఖలలో పాలు పంచుకుంటానన్నారు. అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయని వ్యాఖ్యానించారు.ఎంపీ ఎన్నికలతో అయిపోలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని కార్యకార్యకర్తలకు పిలుపునిచ్చారు.తన తండ్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేరు నిలబెట్టే విధంగా పని చేస్తానని పేర్కొన్నారు.

### గ్రూపులు కడితే తోకలు కత్తిరించడం ఖాయం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉండాలన్నారు. ఇప్పుడు తన బాధ్యత పెరిగిందని నియోజకవర్గంలో గ్రూపులు లేవని ఎవరైనా గ్రూపులు కడితే తోకలు కత్తిరించడం ఖాయమన్నారు.పనిలో పోటీ పాడుదాం కూర్చునే సీటులో కాదని అన్నారు.దేవాదుల ప్రాజెక్టుతో నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించె బాధ్యత తనదన్నారు. నియోజకవర్గం విద్యా, వైద్యంలో చాలా వెనకబడి ఉందని విద్యా, వైద్యంలో అన్ని రకాల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత తనపై ఉందనినియోజకవర్గంలో అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే తన ఎజెండా అని స్పష్టం చేశారు. నియోజకవర్గాని అభివృద్ధి చేయడంలో ప్రజలు తనను అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఆపేక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఐత ప్రకాష్ రెడ్డి, కార్ప ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి,ఎంపీటీసీ గన్ను నర్సింహులు,రజాక్ యాదవ్, మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, జనగామ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న మారజోడు రాంబాబు,తెల్లాకుల రామకృష్ణ, బొల్లంపల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల ,జూన్ 12, మేజర్ న్యూస్: వచ్చే వర్షా కాలంలో పరకాల పట్టణంలోని ముంపు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్టు, హుజరాబాద్ రోడ్డు, మాదారం కాలని, బంధం రోడ్ ప్రాంతాలను అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ముంపు ప్రాంత ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వైఖరి వల్లే పరకాల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముందుచూపు లేకుండా సంపాదనే ధ్యేయంగా పనులు చేపట్టడం వల్ల చినుకు పడితే చాలు కాలనీలు నీట మునిగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురైనారని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులను అప్రమత్తం చేసేందుకే తాను ముంపు ప్రాంతాలను సందర్శించడం జరిగిందని అన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్ట్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూముల వివరాలు తెలుపాలని అన్నారు. ఆయన వెంట అధికారులు ప్రజా పరిధిలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌళిక సదుపాయాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జూన్ 12, మేజర్ న్యూస్:ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల పునర్ వైభవానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్‌లు ఉచితంగా అందచేస్తుందని తెలిపారు. హైక్వాలిఫైడ్ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అన్ని మౌళిక సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలు మన ఊరు మన బడి కార్యక్రమంలో మంజూరు చేయబడిన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఎంపిపి టి. స్వర్ణలత, ఎంపిడిఓ పెద్ది అంజనేయులు, తహశీల్దార్ ఏవి భాస్కర్ , మున్సిపల్ కమిషనర్ నరసింహ , మండల విద్యా శాఖ అధికారి రమాదేవి, స్థానిక కార్పొరేటర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, జూన్ 12 , మేజర్ న్యూస్: కార్పొరేట్ సామాజిక (సి ఎస్ ఆర్) బాధ్యత లో భాగంగా యూనియన్ బ్యాంక్ 3 లక్షల వ్యయం తో కొనుగోలు చేసిన బ్యాటరీ ఆపరేటర్ వెహికల్ ను ఫోర్ట్ వరంగల్ లో గల టూరిజం విభాగానికి రాష్ట్ర పర్యావరణ అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఖిలా వరంగల్ లో బుధవారం ప్రారంభించి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ యూనియన్ బ్యాంక్ వారి సేవలను ప్రశంసిస్తూ సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచడానికి ఖిలా వరంగల్ కు వచ్చే పర్యాటకులకు ముఖ్యం గా పిల్లలు వృద్ధులకు ఉచితం గా సేవలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యం, లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజు, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.










## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

తాడ్వాయి జూన్ 12మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు బుధవారం మండల నోడల్ ఆఫీసర్ రేగా కేశవరావు ఉచిత పుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల ఐదేళ్లు నిండిన పిల్లలందరినీ సమీప పాఠశాలలో చేర్పించుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు ప్రభుత్వ పాఠశాల యొక్క పనితీరు విద్యాబోధన ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆ విద్యార్థులను తమ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుకోవాలని సూచించారు.పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కాటాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజేష్, ఉపాధ్యాయులు పాపారావు,హనుమంతు, చంద్రమౌళి, సమ్మయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, కోగిల సారయ్య,సిఆర్పిలు కళ్యాణి,వసంతరావు, రమేష్ తదితరులున్నారు.


## కీ.శే. సంధ్యారాణికి గౌడ సంఘం నాయకుల నివాళులు



నర్సంపేట జూన్ 12 మేజర్ న్యూస్ (సూర్య): విశ్రాంత ఉపాధ్యాయుడు గండి నర్సయ్య గౌడ్ సతీమణి సంధ్యారాణి ప్రధమ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సంధర్భంగా కీ.శే. సంధ్యారాణి చిత్ర పటానికి గౌడ సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండి లింగయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, వళ్ళాల శ్రీహరి గౌడ్, గండి గిరి గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్, గండి సంతోష్ గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, ఉదయ్, కిషోర్, సురేష్, చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి బాధితులు ఫిర్యాదు

భీమదేవరపల్లి జూన్ 12 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వేల్పుల కుటుంబానికి చెందిన నలుగురు మహిళలు బుధవారం నాడు ముల్కనూర్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపెల్లి గ్రామంలో సర్వే నెంబర్ 324/బి లో ఎకరన్నారా భూమి కలదు.తమ తాతల నుండి గత 70 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్నామని ఈ క్రమంలో గ్రామానికి చెందిన మధ్యవర్తి భూమి కొనుగోలు విషయంలో సంప్రదింపులు జరిపి కొంత బయాన రూపంలో పెట్టారని వారు తెలిపారు. గడువు పూర్తి అయినప్పటికీ మొత్తం నగదు ఇవ్వకుండా నెలల కొద్ది వాయిదాలు వేస్తూ తమకే తెలియకుండా పూర్తి భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమి విషయంలో మోసం చేసిన వ్యక్తిని శిక్షించి తమ భూమి తమకే ఇప్పించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో వేల్పుల సువర్ణ,తారా, కరుణ, కల్పన, రాధ,రాజేందర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు



కేసముద్రం,జూన్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా డి ఈ మిడిల్ పోల్స్, లోవోల్టేజ్ సమస్యలు, కరెంట్ బిల్లు, గృహ జ్యోతి కి సంబంధించిన సమస్య లను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయా సమస్యలను నమోదు చేయించి తక్షణమే నాలుగు మిడిల్ పోలు,లో లెవెల్ గా డీటీఆర్ వద్ద ఉన్న ఎల్టీ ఫ్యూజ్ లను సరిచేయమని సిబ్బందిని ఆదేశించి వాటిని చేయించారు.ముఖ్యంగా అవగాహన సదస్సులో ప్రమాదాల పట్ల అవగాహన వాటి నివారణ కోసం తీసుకోవలసిన చర్యలను వివరించారు.అదేవిధంగా వ్యవసాయ బావుల దగ్గర నాణ్యమైన విద్యుత్ తీగలు, మోటార్లకు ఎర్తింగులు, రేకుల షెడ్డు పైనుంచి సర్వీస్ వైరు ఉంటే వాటికి పివిసి పైపులు వేసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా విద్యుత్ వాడడం చట్టరీత్యా నేరం అని తెలిపారు.అందరూ గృహజ్యోతి స్కీమ్ లబ్ధి పొందేందుకు నెలకు 200 యూనిట్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ బావులకు విద్యుత్ కనెక్షన్ కోసం డీడీలు కట్టని వారు కొత్తగా డీడీలు కట్టాలని సూచించారు. విద్యుత్ సమస్య ఉన్న దగ్గర కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల, కాట్రపల్లి గ్రామ ప్రజలు, ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ రాజు, సబ్ ఇంజనీర్ కరుణాకర్,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా పెద్దమ్మ బోనాలు

నర్సంపేట జూన్12 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాల జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ బోనాలకు ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ , నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల మధులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలాంటి జాతర కార్యక్రమాల్లో మహిళలు బోనాలతో రావడం, పెద్దమ్మకు బోనం సమర్పించి హారతి ఇవ్వడం ఇలా అందరూ పాల్గొనడం వలన ఐక్యత అభివృద్ధి పెంపొందుతుందని, కష్ట సుఖాల్లో పాలు పంచుకోవచ్చని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ రానున్న రోజుల్లో ముదిరాజ్ ఐక్యమతో ఉండి మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఆర్థికంగా ఎదగడం కోసం పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యకార అధ్యక్షుడు పెండ్యాల భిక్షపతి ముదిరాజ్, గ్రామ కుల పెద్ద మనిషి పెండ్యాల భిక్షపతి ముదిరాజ్,సొసైటీ కార్యదర్శి పెండ్యాల రవి లతో పాటు కుల పెద్దలు గడ్డం నరేందర్,గడ్డం సాంబయ్య,పెండ్యాల మునిందర్, అల్లె చంద్రయ్య, అల్లే పైడి,పెండ్యాల మల్లేశం,అల్లే కొమురయ్య,జంగిలి ముత్తయ్య లతో పాటు ముదిరాజ్ మహిళలు,ముదిరాజ్ యువతీ, యువకులు పాల్గొన్నారు.

# ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన దీర్ఘకాళిక ప్రణాళికలు

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 12, మేజర్ న్యూస్: వరంగల్ నగరం భవిష్యత్తులో ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రాతిపదికన దీర్ఘ కాలిగా ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ లోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్ , పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యా రాణి లతో కలిసి వరద ముంపు నివారణకు చర్యలు, 66 డివిజన్లో అభివృద్ధి పనులు, మొక్కల పెంపకం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కుండా సురేఖ మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో నగరం ముంపునకు గురై ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యం లో రెండు నెలల సమయం వృధాగా పోయిందని, వర్షాకాల సందర్భం గా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వరదలు సంభవించే క్రమం లో ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటూ నీరు నిల్వ ఉండకుండా ఏదో ఒక మార్గం గుండా బయటకు వెళ్లిపోయేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న నాలా ల నుండి నివాసాల్లోకి నీరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారని, కానీ నగరం బయట నుండి వచ్చే వరద నీరు నగరంలో ప్రవేశించడం వల్ల సమస్య ఎక్కువ ఏర్పడుతున్నదని నగరంలోకి వచ్చే వరద నీటిని దారి మళ్ళించే విధంగా సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కలెక్టర్లు ఆయా విభాగాల ఉన్నతాధికారుల తో సంప్రదించాలని అన్నారు. సమస్య నివారణకు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. వరంగల్ నగరంలో వరదల నేపథ్యం లో ఏర్పడ్డ పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, నగరం లో చురుకైన కలెక్టర్ లు ఉన్నతాధికారులు ఉన్నారని వారి సూచనలు పాటిస్తూ బల్దియా వ్యాప్తంగా ఉన్న శాసనసభ్యులు వారు ఇచ్చే సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రిగా తన వంతుగా పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. నగరాభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులను తీసుకురావడాని కృషి చేస్తానని మంత్రి తెలిపారు.రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని బల్దియా తరపున వరద ముంపునకు గురికాకుండా ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, గతం లో 2022 -23 సంవత్సరంలో వరద ముంపును ఎదుర్కొనడానికి ఎలాంటి చర్యలు చేపట్టడం జరిగిందో పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. నగరంలో ఇప్పటికే డీజిల్డింగ్ ప్రక్రియ నాలా ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, వడ్డేపల్లి నాలా నుండి సమ్మయ్య నగర్ నయీంనగర్, మంగలి వాగు యుటి (ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్) అట్టి ప్రాంతం ఎలాంటి వరద ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, భద్రకాళి నాలా బట్టుపల్లి, సాకరాసి కుంట నుండి మొదలై 12 మోరీ ద్వారా భద్రకాళి నుండి జీ డబ్ల్యూ ఎం సి నుండి కాకతీయ మ్యూజికల్ గార్డెన్స్, కాకతీయ కాలనీ ద్వారా నాగారం చెరువు వరకు వెళుతుందని తెలిపారు. ఇరిగేషన్ శాఖ 158 కోట్ల వ్యయం తో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మరి కొన్ని ప్రపోజల్స్ ప్రతిపాదించాల్సిన అవసరం ఉందని, పోతన రోడ్డు నుండి అలంకార్ మీదుగా యూటీ వరకు నిర్మించాల్సిన అవసరం ఉందని, అందుకు రూ. 200 కోట్లు అవసరం అవుతాయని మంత్రి కు కమిషనర్ వివరించగా అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.వడ్డేపల్లి చెరువు నుండి ఊర చెరువు వరకు రూ.60 కోట్ల వ్యయం తో డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి అధికారులను అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు పెంపకం, నగర సుందరీకరణకు చర్యలు చేపడుతున్నట్లు అందులో భాగంగా నగరంలోని జంక్షన్ లను గుర్తించడంతోపాటు వాటి విస్తరణ, వరంగల్ కు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. వరంగల్ మహానగరంలో ఇంతకుముందే లక్ష వృక్షార్జన కార్యక్రమాన్ని చేపట్టి విరివిగా మొక్కలు నాటడం జరుగుతుందని, ముఖ్యంగా నగరంలోని ప్రధాన రహదారులలో ఏకరూపంగా సెంట్రల్ మీడియంలో మొక్కలు పెంచుటకు గాను హెచ్ఎండిఏ, హైదరాబాద్ అటవీ శాఖ నర్సరీల నుండి 3.5 లక్షల మొక్కలు తీసుకోవడం జరిగిందని, ప్రణాళికబద్ధంగా పెద్ద ఎత్తున నగరంలో నాటాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. దీనికి తోడుగా లేక్ రిజూవనేషన్ రిజర్వేషన్ క్రింద లక్ష మొక్కలను బండ్ ప్లాంటేషన్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిడబ్ల్యూఎం సి లోని 217 కిలో మీటర్ల మేర స్ట్రేచ్ గుర్తించి విరివిగా మొక్కలు నాటుటకు టెండర్ పిలవడం జరిగిందని, వారం రోజుల్లో ప్రారంభిస్తామని కమీషనర్ మంత్రికి వివరించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ లోని విలీన గ్రామాల్లోని కీర్తి నగర్ గరీబ్ నగర్ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా పైప్ లైన్లు తవ్వి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకురాగా సంబంధిత కాంట్రాక్టర్ ను తొలగించామని కమిషనర్ తెలిపారు. శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ విలీన గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సిబ్బంది కొరత తీర్చాలని, వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమీక్షలో హైదరాబాద్ అటవీ శాఖ అధికారి కృష్ణ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అశోక్, జి డబ్ల్యు ఎం సి, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్ల భవనాల శాఖ, విపత్తుల నివారణ ప్రతిస్పందన శాఖ, విద్యుత్ శాఖల ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తాం

## ఎంపి డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, జూన్12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై కొలువై ఉన్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం దర్శించుకున్నారు.ముందుగా ఎంపీని, ఎమ్మెల్యే ను బోనాలు ఘటవిన్యాసం కళాకారులు కోలాటాలు,డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో, ఆలయధర్మ కర్త, అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ఎంపీగా గెలుపొందాక మొదటిసారి ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రజలందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తానని అన్నారు. భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తామని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా డాక్టర్ కడియం కావ్య ఎన్నికల్లో గెలుపొందాక తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పూర్తి సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, ఎంపీటీసీ ఎన్నకూసా కుమార్ యాదవ్, చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీచైర్మెన్ పోట్లపల్లి శ్రీధరరావు,ఈవో లక్ష్మిప్రసన్న, మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,పీఏ సీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ నాగరబోయిన శ్రీరాములు, జిల్లా నాయకులు మూల నాగరాజు గౌడ్,మామిడాల యాదవ రెడ్డి, పోలేపెల్లి రంజిత్ రెడ్డి,మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

